క్లుప్తంగా

ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న మంత్రి పొంగులేటి

ఏన్కూరు: ములుగు జిల్లా పాపేపల్లికి చెందిన నిరుపేద బంజరా కుటుంబానికి చెందిన లావుడియా స్వప్న అనే దివ్యాంగురాలికి దాతలు చేయూత అందించారు. స్థానిక ఆర్ఎంపీ కె.నరేష్ దాతల నుంచి సేకరించిన రూ.30 వేల నగదును గురువారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. స్వప్న కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

చేపల వేటకు అనుమతి కోరుతూ వినతి



ఏడీతో మాట్లాడుతున్న సంఘం నాయకులు

వైరా: వైరా రిజర్వాయర్‌లో చేపల వేటకు అనుమతివ్వాలని కోరుతూ గురువారం మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు షేక్ రహీమ్ గురువారం మత్స్య అభివృద్ధి శాఖ అధికారి(ఏడీ) ఆంజనేయ స్వామిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. మత్స్యకారులంతా వైరా రిజర్వాయర్‌లో చేపల వేట మీదనే ఆధార పడి జీవిస్తున్నారని ఆరు నెలలుగా చేపల వేట లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఏడీ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఏడీ సానుకూలంగా స్పందించారని రహీమ్ తెలిపారు.

బీమా నగదు అందజేత



నగదు అందజేస్తున్న సొసైటీ చైర్మన్, బ్యాంకు మేనేజర్

ఎర్రుపాలెం: మండలంలోని అయ్యవారిగూడెం సొసైటీ పరిధిలోని రాజులదేవరపాడు గ్రామానికి చెందిన నల్లగంగుల నాగేంద్రమ్మ ఇటీవల మృతి చెందగా ఆమె పేరిట మంజూరైన బీమా నగదును బాధిత కుటుంబానికి గురువారం అందజేశారు. సొసైటీలో గ్రూపు ఇన్సూరెన్సు చేయగా మంజూరైన బీమా నగదు రూ. 50వేలను మృతురాలు కోడలు వెంకటరత్నంకు మండలకేంద్రంలోని డీసీసీబీ బ్యాంక్‌లో మేనేజర్ మగినం వీరభద్రం, సొసైటీ చైర్మన్ అనుమోలు సాంబశివరావులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ నాగలక్ష్మి, సూపర్‌వైజర్ మహేష్, సీతాఓ మోహన్‌రావు, సిబ్బంది మురళి, రమణారెడ్డి, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నివాళులర్పిస్తున్న తాండ్ర వినోద్‌రావు

తల్లాడ: డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రాయల శేషగిరిరావు కుటుంబాన్ని గురువారం బీజేపీ ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు పరామర్శించారు. ఈ సందర్భంగా రాయల చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా టీడీపీ పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి కేతినేని హరీష్, బీజేపీ మండలాధ్యక్షుడు ఆపతి వెంకటరామారావు, మాజీ ఎఎంసీ వైస్ చైర్మన్ భద్రరాజు, కేతినేని పృథ్వీ, బాబు, నారాయణ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి చేరిక



కాంగ్రెస్‌లో చేరుతున్న కార్యకర్తలు

బోనకల్: మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో గురువారం బీఆర్ఎస్ పార్టీ నుంచి పలువురు నాయకులు కాంగ్రెస్‌లోకి చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి పార్టీ మండలాధ్యక్షుడు గాలి దుర్గారావు కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుధీర్‌బాబు, నాయకులు గంగసాని రాఘవరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతుపై చిన్నచూపు

పట్టాదారులకు పట్టం కడుతున్న పాలకులు

- ప్రభుత్వ విధివిధానాలతో నష్టపోతున్న కౌలు రైతులు
- ఇప్పటికే 'రైతుభరోసా' అందక ఇక్కట్లు
- రుణమాఫీ పథకమైనా అమలు చేయాలని వేడుకోలు



అమ్మపేటలో దుక్కి దున్నుతున్న రైతు (ఫైల్)

ముదిగొండ: పట్టా ఉన్న రైతులకు పట్టం కడుతూ పాలకవర్గాలు కౌలురైతులను మాత్రం చిన్నచూపు చూస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం రూ. 2 లక్షల రుణం మాఫీ చేయనున్న పథకం అమలుచేసేందుకు సిద్ధమవుతున్న నేపథ్యాన కౌలు రైతులను కూడా వర్తింపజేయాలనే వినతులు వెల్లువెత్తుతున్నాయి. మధిర నియోజకవర్గంలో సుమారు 1,500 వందల మంది కౌలు రైతులు ఉన్నారు. పలు కారణాలతో పంట చేతికి వచ్చే సమయంలో అనేక మంది కౌలు రైతులు బ్యాంకులకు బకాయిలు పడ్డారు. కొత్త ప్రభుత్వం వచ్చి ఆరు నెలలు అవుతున్న నేపథ్యంలో ఇప్పటికే పట్టాదారులకే రుణమాఫీపై ఎలాంటి స్పష్టత లేకపోవటంతో కౌలు రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

అధిక వడ్డీలతో కుదేలు..

రాష్ట్రంలో కౌలు రైతుల రక్షణ చట్టం 10 సెక్షన్ ప్రకారం కౌలు రైతులు బ్యాంకుల నుంచి రుణాలు పొందే హక్కు కలిగి ఉన్నారు. కాగా 2016–17 నుంచి నిలిపివేయటంతో క్షేత్ర స్థాయిలో వ్యవసాయం చేస్తున్న రైతులు రుణాల పొందని పరిస్థితి ఏర్పడింది. అదే విధంగా కౌలు రైతులకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం అందకపోవటంతో అధిక వడ్డీలకు నగదు తీసుకుని సాగు చేస్తున్నారు. తీరా ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టపోయి, ఇటు పంట కోసం తెచ్చిన అప్పులు అటూ బ్యాంక్‌ల్లో ఉన్న రుణాలు తీర్చుకోలేక దిక్కుతోచని స్థితిలో తలలు పట్టుకుంటున్నారు.

పట్టాదారులకే పట్టం..

కౌలు రైతులను గుర్తించకపోవటంతో వ్యవసాయం పరంగా అనేక పథకాలను దూరమవుతున్నారు. రైతుబంధు పథకం భూమి ఉన్న రైతులకే ప్రభుత్వం ఇస్తుండటంతో వ్యవసాయం చేస్తున్న కౌలు రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. భూమి ఉన్న రైతులకు రైతుబంధుతో పాటు బ్యాంకు ద్వారా తీసుకున్న రుణాలను సైతం మాఫీ చేస్తున్నారు. భూమి దున్నే రైతుకు ఆదరణ లేకపోవటంతో పాటు కౌలు కూడా రెట్టింపు కావటంతో వారి పరిస్థితి దారుణంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం కౌలు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కౌలు రైతుల రుణాలను అందజేయాలని కౌలు రైతులు కోరుతున్నారు. ఇక నుంచి ప్రభుత్వం కౌలు రైతులకు కార్డులు అందజేయడంతో పాటు, బ్యాంకుల్లో కూడ వారికి రుణాలు అందజేయాలని, రుణమాఫీలో కౌలు రైతులను చేర్చాలని వేడుకుంటున్నారు.

రైతుబంధు, బీమా వర్తింపజేయాలి



రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెద్ద పీట వేసి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఉంది. పెద్దరైతులకే కాకుండా కౌలు రైతులకు రుణాలు అందించాలి, రైతు బంధు అందేలా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం కౌలు రైతుల పట్ల ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.

– ఆలకుంట ఉపేందర్, కౌలు రైతు, ముదిగొండ

కౌలురైతు చట్టం అమలుచేయాలి



రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా కౌలు రైతుల కోసం ప్రభుత్వం కౌలు రైతు చట్టం వెంటనే అమలు చేయాలి. కౌలు రైతులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి. కౌలు రైతులు సాగు కోసం తెచ్చిన అప్పులు తీర్చేందుకు నానా తంటాలు పడుతున్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందించాలి.

– కందుల భాస్కర్‌రావు, రైతు సంఘం నాయకుడు

హామీని నెరవేర్చాలి..



ప్రభుత్వం ఇస్తానన్న రుణమాఫీని వెంటనే అమలు చేయాలి. సాగుకోసం వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు చేస్తున్నాం. ప్రకృతి వైపరీత్యాలతో దెబ్బతింటున్నాం. రైతులు కూడ కూలీ పనులు కోసం వెళ్లుతున్నారు. ప్రభుత్వం రైతులకు వెంటనే రుణమాఫీని అమలు చేయాల్సిన అవసరం ఉంది.

– బాలెబోయిన వీరబాబు, కౌలు రైతు, కమలాపురం

గ్రంథాలయానికి పుస్తకాలు వితరణ

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లిలోని డాక్టర్ బండి పార్థసారథిరెడ్డి ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయానికి రోడ్లు, భవనాల శాఖలో ఏఈగా పని చేస్తున్న రామిశెట్టి శ్రీనివాసరావు, సంధ్య దంపతులు గురువారం ఎంతో విలువైన పుస్తకాలు వితరణగా అందించారు. ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పోటీ పరీక్షలలో పాల్గొనేందుకు ఉపయోగపడే విలువైన గ్రంథాలను లైబ్రేరియన్ మల్లికార్జున్‌రావుకు అందించినట్లు తెలిపారు. వివిధ రకాల ప్రభుత్వ ఉద్యోగాలకు హాజరయ్యే పేద యువతీ, యువకులకు అవసరమైన పుస్తకాలు ఇందులో ఉన్నాయి. వీటితో పాటు జనరల్ నాలెడ్జ్, కరాటే, డిక్షనరీ, స్పోర్ట్స్, కాంపిటీషన్, సక్సెస్, ప్రముఖ ఇంగ్లీష్ రైటర్స్ నవలలు ఇంకా వివిధ రకాల విలువైన పుస్తకాలు అందించారు.



సత్తుపల్లిరూరల్: పుస్తకాలను వితరణగా అందజేస్తున్న శ్రీనివాసరావు

దివ్యాంగుడికి వీల్‌చైర్..

వైరా: వైరా లయన్స్‌క్లబ్ వారి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని పల్లిపాడుకు చెందిన దివ్యాంగుడికి గురువారం వీల్ చెయిర్ అందజేశారు. పల్లిపాడు గ్రామానికి చెందిన దేశగాని వెంకట్ కూలీ పని నేపథ్యంలో నిచ్చెనపై నుంచి కిందపడి నడుముకు తీవ్రగాయాలై మంచానికే పరిమితమయ్యాడు. ఈ మేరకు ఖమ్మం ఆరోగ్య ఆస్పత్రి యజమాని వైరా లయన్స్‌క్లబ్ సభ్యుడు కొణతాలపల్లి వేణు రజని దంపతులు సహకారంతో క్లబ్ అధ్యక్షుడు పెనుగొండ ఉపేందర్‌రావు వీల్‌చైర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, ఫిజియోథెరపిస్టు బాబు, మండల ఐఈడీ కోఆర్డినేటర్ రవి తదితరులు పాల్గొన్నారు.



వైరా: దివ్యాంగుడికి వీల్‌చైర్ అందజేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

చెరువుల పరిశీలన

ముదిగొండ: మండలంలోని ముదిగొండ, చిరుమర్రి, ముత్తారం, గ్రామాల్లోని చెరువులను నీటి పారుదలశాఖ డీఈ పెద్దరాంబాబు గురువారం పరిశీలించారు. అక్రమంగా మట్టి తవ్వకాలు చేపడుతున్నారని ఫిర్యాదులు అందడంతో చెరువులను పరిశీలించారు. జేఈలు వేణుగోపాల్‌రావు, భగీరథబాబు తదితరులు ఉన్నారు.

టీకాలు తప్పనిసరి..

సత్తుపల్లిటౌన్: చిన్నారులకు తొమ్మిది రకాల ప్రాణాంతక వ్యాధుల నుంచి కాపాడేందుకు క్రమం తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని గంగారం పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ అవినాష్ అన్నారు. గురువారం సత్తుపల్లి ఏరియా ఆస్పత్రిలో చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

హోటల్ యజమాని దాడిలో గాయాలు

సత్తుపల్లిటౌన్: టిఫెన్ సెంటర్‌లో జరిగిన ఘర్షణలో హోటల్ యజమాని దాడి చేయటంతో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. పట్టణంలోని పాతసెంటర్ వద్ద ఓ హోటల్‌లో గౌరిగూడెంకు చెందిన ధనిరామ్ చౌహాన్ టిఫెన్ చేశాడు. బిల్లు చెల్లించే విషయంలో యజమానితో గొడవ జరగగా, ఆయన చౌహాన్ తలపై సీసాతో కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో బాధితుడిని ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

నివాళి..

కల్లూరు: తెలంగాణ ఉద్యమకారుడు కొలిశెట్టి రాందాస్ మృతిపై పలువురు ఉద్యమకారులు ఘనంగా నివాళులర్పించారు. ఈ మేరకు గురువారం కల్లూరు పట్టణంలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాందాస్ సంతాప కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర తొలి ఉద్యమకారుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు ఎస్.కాంగేశ్వరరావు, జిల్లా కమిటీ అధ్యక్షులు తల్లపురెడ్డి నర్సిరెడ్డిలు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం సాధించేవరకు ఉద్యమానికి ఊపిరి పోసిన ఉద్యమకారుడు రాందాస్ అని అన్నారు. ఉద్యమకారులు జంగా నారాయణరెడ్డి, కొర్రా రాములు, శీలం మోహనరెడ్డి, సత్యనారాయణ, శీలం రామిరెడ్డి, జాస్తి రాజేంద్రప్రసాద్, దారా గాంధీ తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లిరూరల్: మండలంలోని యాతాలకుంటలో సీపీఐ నాయకుడు జోగయ్య చిత్రపటానికి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. నవలం ప్రభాకర్, కొర్సా వెంకటమ్మ, మహాలక్ష్మి, బొడ్డెమ్మ, శ్రీదేవి, మాధవి, శ్రీనివాసరావు, సత్యనారాయణ,



కల్లూరు: నివాళులర్పిస్తున్న ఉద్యమకారులు

పండు, రంజాన్, భీష్మ, ప్రసన్న, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కారేపల్లి: ఇటీవల మృతిచెందిన టీడీపీ నాయకులు కంచి రమేష్ సంస్మరణ సభను కారేపల్లిలోని వైఎస్ఎన్ గార్డెన్స్‌లో నిర్వహించగా ఆయన చిత్రపటానికి పలువురు నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, ప్రముఖ న్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు తలారి చంద్రప్రకాశ్, టోనీ వీరప్రతాప్, కుర్సం సత్యనారాయణ, కడియాల సుధాకర్, ముత్యాల సురేష్, చాగంటి వెంకటేశ్వర్లు, గమిడి నరసింహారావు, బాణోతు హతిరాం, అడపా పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.



సత్తుపల్లిరూరల్: జోగయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దండు ఆదినారాయణ



కారేపల్లి: కంచి రమేష్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

పచ్చిరొట్టతో భూసారం..

ఏన్కూరు: పచ్చిరొట్ట కలియదున్నడంతో భూసారం పెరుగుతుందని వైరా ఏడీఏ కరుణశ్రీ అన్నారు. మండల పరిధిలోని బురదరాఘవాపురంలో గురువారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... జీలుగు, జనుము, పెసర వంటి పచ్చిరొట్ట పంటలను వేసి కలియదున్నడంతో భూసారం పెరిగి పంటలు అధిక దిగుబడులు వస్తాయన్నారు. రైతులు లైసెన్సు కలిగిన దుకాణాల నుండి విత్తనాలు కొనుగోలు చేసి బిల్లులు భద్రపరుచుకోవాలన్నారు. నకిలీ విత్తనాలు విక్రయించిన వారి వివరాలను వ్యవసాయాధికారులకు తెలియజేయాలన్నారు. రైతులు పండించిన పంట అవశేషాలను కాల్చడంతో పంటకు మేలు సూక్ష్మజీవులు చనిపోయి, హాని చేసే సూక్ష్మజీవులు అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి నర్సింహారావు, ఏఈఓ బాలకృష్ణ పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడీఏ కరుణశ్రీ

నీటిఎద్దడి తలెత్తకుండా చర్యలు



మరమ్మతులను పరిశీలిస్తున్న కమిషనర్ రవిబాబు

సత్తుపల్లిటౌన్: తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ కమిషనర్ ఎం.రవిబాబు అన్నారు. గురువారం పట్టణంలోని జంగాల కాలనీలో చేపడుతున్న పైప్‌లైన్ లీకేజీ మరమ్మతులను పరిశీలించారు. లీకేజీ పనులు చేపట్టే ప్రాంతాలలో తాగునీటి సరఫరా ఆగితే ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నామన్నారు. లీకేజీలను ఎప్పటికప్పుడు పరిశీలించి మరమ్మతులు చేస్తున్నట్లు తెలిపారు.

పదోన్నతులు, బదిలీలు చేపట్టాలి

మధిర: పాఠశాలలు తెరిచేలోగా ఆగిపోయిన ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరెల్లి కమలాకర్, ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి గురువారం విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశంకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

గీతా మందిరంలో బ్రహ్మోత్సవాలు



పూజల్లో పాల్గొన్న భక్తులు

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని శ్రీ గీతాజ్ఞాన మందిరంలో గల శ్రీ పార్థసారథిస్వామివారి ఆలయంలో వార్షిక అధ్యాయనోత్సవ బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణం, బాలభోగ నివేదన, తిరువాయమూడి సేవా కాలం, ప్రభంద సేవాకాలం పూజలు నిర్వహించారు. ఆయల కమిటీ నిర్వాహకులు గుడివాడ వీరవెంకటేశ్వరరావు, కొత్తూరు రాజా, తిరునగిరి వెంకట నర్సయ్య, లీలా కృష్ణ పాల్గొన్నారు.

బాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు

ఎర్రుపాలెం: మండలంలోని భీమవరం, తక్కెళ్లపాడు, ఎర్రుపాలెం గ్రామాల్లోని సాయిబాబా వారి ఆలయాల్లో గురువారం ఆయా దేవాలయాల అర్చకులు సాంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబాకి పంచామృతాలతో అభిషేకాలు చేశారు. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. మండలకేంద్రంలోని ఆలయంలో భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న భక్తులు

డెంగీ సోకకుండా జాగ్రత్తలు పాటించండి

- డెంగీ నివారణ దినోత్సవం సందర్భంగా ఆరోగ్యకేంద్రాల ఆధ్వర్యంలో అవగాహన

మధిర: డెంగీ సోకకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని దెందుకూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పృథ్వీరాజ్‌నాయక్ సూచించారు. గురువారం జాతీయ డెంగీ డే సందర్భంగా దెందుకూరు పారా మెడికల్ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రదర్శన నిర్వహించి ప్రజలకు వ్యాధిపై అవగాహన కలిగేలా కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ పారా మెడికల్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

చింతకాని: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ తెలిపారు. జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా చింతకానిలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామయ్య, ఎంఎల్‌హెచ్‌పి సోయల్ గ్రీష్మ, పీహెచ్‌సీ సీహెచ్ఓ వీరేందర్, హెల్త్ సూపర్‌వైజర్ కృష్ణారావు, ఏఎన్ఎంలు రత్నకుమారి, రజిని, పద్మ, ల్యాబ్ టెక్నీషియన్ సైదులు, ఆయుష్ వైద్యులు శ్రీనివాస్, ఆశ కార్యకర్తలు ఉమ, పద్మ, కమల, రాజేశ్వరి పాల్గొన్నారు.

తల్లాడ: డెంగీ నిర్మూలనకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండలకేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. తల్లాడ పీహెచ్‌సీ నుంచి ప్రధాన రహదారిలో ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి రత్న మనోహర్ వైద్య సిబ్బందిని అవగాహన కల్పించి డెంగీ నిర్మూలనకు కృషి చేస్తామని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్‌చందర్, సూపర్‌వైజర్‌పెద్ద పుల్లయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: మండలంలోని బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో జాతీయ డెంగీ నివారణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు గ్రామంలో ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా దంత వైద్యురాలు శశిపూర్ణ మాట్లాడుతూ... గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరుచుకోవాలని ప్రజలకు సూచించారు. పరిశుభ్రతతో వ్యాధులు దరిచేరవన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో కాంతమ్మ, హెచ్ఈవో సదాశివరావు, సూపర్‌వైజర్లు జె వెంకటేశ్వరరావు, అశోక్, సాయిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, సుధాకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మధిర: కరపత్రాలతో అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది



ఏన్కూరులో..



చింతకానిలో..

ఏన్కూరు: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని డాక్టర్ లాస్య కోరారు. స్థానిక ప్రభుత్వ ఆరోగ్య వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా మండలకేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ శివరాజు, హెచ్‌వి రత్నకళ, హెచ్ఏ దుర్గాప్రసాదు, వెంకటామ్మ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



తల్లాడలో..



ఎర్రుపాలెం: బనిగండ్లపాడులో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు